క్లుప్తంగా

నేడు సూర్యాపేటకు పవన్‌ కళ్యాణ్‌ రాక

దురాజ్‌పల్లి : జనసేన అధినేత, సినీ హీరో పవన్‌ కళ్యాణ్‌ గురువారం సూర్యాపేటకు రానున్నారు. సూర్యాపేట నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు గెలుపును ఆకాంక్షిస్తూ పట్టణంలో ఆయన ప్రచారం చేయనున్నారు. గురువారం ఉదయం 11 గంటలకు సూర్యాపేట పట్టణానికి చేరుకుంటారు. ఎస్వీ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ నుంచి మెయిన్‌రోడ్డు మీదుగా పొట్టి శ్రీరాములు సెంటర్‌కు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసే సమావేశంలో ప్రసంగించనున్నారు. పవన్‌ కళ్యాణ్‌ పర్యటనకు బీజేపీ, జనసేన శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నాయి.

బీజేపీకి మద్దతు తెలిపిన ఎమ్మార్పీఎస్‌


బీజేపీకి మద్దతుగా నెమ్మికల్లులో ప్రచారం చేస్తున్న నాయకులు

ఆత్మకూర్‌ (ఎస్‌) : మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్‌ నాయకులు బుధవారం బీజేపీకి మద్దతు తెలిపారు. మండల పరిధిలోని నెమ్మికల్‌లో బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు గెలుపు కోసం ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్‌ మండల అధ్యక్షుడు మేడి కృష్ణ మాదిగ, జలగం సాగర్‌, మల్లయ్య, గంగయ్య, రమేష్‌, మధు, వెంకటయ్య, చంద్రమ్మ, నందు, మల్లేష్‌, చంద్రతేజ, రాములు, రవిచంద్ర, సంతోష్‌, కిట్టు, పవన్‌, లక్ష్మణ్‌, వెంకన్న పాల్గొన్నారు.

అందుబాటులో ఉండి సేవలందిస్తా

అర్వపల్లి : స్థానికుడినైన తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని తుంగతుర్తి కాంగ్రెస్‌ అభ్యర్థి మందుల సామేలు అన్నారు. పర్సాయపల్లి, అర్వపల్లి, కాసర్లపహాడ్‌, కొమ్మాల, కోడూరు, లోయపల్లి, సూర్యానాయక్‌తండా, కోమటిపల్లి గ్రామాల్లో బుధవారం ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కోడూరులో సీనియర్‌ నాయకుడు పోలోజు మోహనాచారితో పాటు కొంతమంది కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు డి.యోగానందచారి, ఎ.రాజేందర్‌రెడ్డి, ఎస్‌.శ్రీనివాస్‌గౌడ్‌, ఎం.సత్యం, వేల్పుల రమేష్‌ పాల్గొన్నారు.

తిరుమలగిరి : తుంగతుర్తి కాంగ్రెస్‌ అభ్యర్థి మందుల సామేల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ నాయకులు బుధవారం ప్రచారం చేశారు. స్థానిక పోలీస్‌ స్టేషన్‌ నుంచి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.

నూతనకల్‌ : కాంగ్రెస్‌ అభ్యర్థి గెలుపు కోసం ప్రజాస్వామిక, వామపక్ష తంత్ర శక్తులు కృషి చేయాలని సీపీఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్‌గౌడ్‌ కోరారు. బుధవారం మండల కేంద్రంలో మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు మద్దెల రామ్మూర్తి, యానల వెంకటరెడ్డి, రవి, లింగయ్య, పద్మ పాల్గొన్నారు.

తుంగతుర్తి : సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల అభ్యర్థులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, మందుల సామేలు గెలుపొందాలని కోరుతూ బుధవారం గానుగుబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్‌ కార్యకర్తలు పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పంజాల సంతోష్‌, వీరబోయిన అంజి, కె.వెంకన్న, అబ్బగాని వేణు, అంబేద్కర్‌, జటంగి అనిల్‌ పాల్గొన్నారు.

నాగారం : కాంగ్రెస్‌ అభ్యర్థి మందుల సామేలును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బుధవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో కాంగ్రెస్‌ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాజుల వీరయ్య, కడారి సోమయ్య, కన్నెబోయిన వెంకటభిక్షం, అరుణ పాల్గొన్నారు.

కోదండరాం వాహనం తనిఖీ


టీజేఎస్‌ అధ్యక్షుడు కోదండరాం వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్‌ఎస్‌టీ బృందం

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రంలోని ఈదులపర్రె తండా సమీపంలో స్టాటిస్టిక్స్‌ సర్వేలైన్‌ టీం(ఎస్‌ఎస్‌టీ) బుధవారం తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం వాహనాన్ని తనిఖీ చేశారు. ఆయన హైదరాబాద్‌ నుంచి మహబూబాబాద్‌ జిల్లాలోని తొర్రూరుకు వెళ్తుండగా వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో జాన్‌ మహ్మద్‌, వీరన్న, జమేదార్‌ రమేష్‌, తానీషా, సురేష్‌ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు మాదిగల మద్దతు

అర్వపల్లి : తుంగతుర్తి కాంగ్రెస్‌ అభ్యర్థి మందుల సామేలుకే మాదిగల మద్దతు ఉంటుందని తెలంగాణ విద్యార్థి యూత్‌ అసోసియేషన్‌ రాష్ట్ర అధ్యక్షుడు రింగు రాంబాబు చెప్పారు. అర్వపల్లిలో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలోని మాదిగలందరూ సామేలుకే ఓట్లు వేయాలని ఇప్పటికే తీర్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్‌ నాయకులు రింగు బాలయ్య, దాసరి బాబూరావు, రింగు నరహరి, ధీరజ్‌, బి.గిరి, డి.సర్దార్‌, రవీందర్‌, ప్రభాకర్‌ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే పేదల సంక్షేమం

● మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

సూర్యాపేట : బీఆర్‌ఎస్‌తోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయని సూర్యాపేట బీఆర్‌ఎస్‌ అభ్యర్థి, మంత్రి గుంటకండ్ల జగదీష్‌ రెడ్డి అన్నారు. ప్యాసింజర్‌ ఆటోల ఫిట్నెస్‌ చార్జీలు రద్దు చేస్తామని సీఎం కేసీఆర్‌ ప్రకటించడంతో సూర్యాపేట ఆటో కార్మికులు బుధవారం మంత్రిని కలిసి తమ మద్దతును ప్రకటించారు. సూర్యాపేట పట్టణ వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. కల్నల్‌ సంతోష్‌ బాబు చౌరస్తాలో సీఎం కేసీఆర్‌, మంత్రి జగదీష్‌ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వారితో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రతిఒక్కరూ పార్టీలకతీతంగా బీఆర్‌ఎస్‌ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలన్నారు. తనకు మద్దతు తెలిపిన ఆటో కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే బీఆర్‌ఎస్‌ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మానవీయ కోణంలో పనిచేసే సీఎం దేశంలో కేసీఆర్‌ మాత్రమే అని తెలిపారు. ఆటో డ్రైవర్ల కష్టాలు తీర్చేందుకే ఫిట్నెస్‌ చార్జీలు రద్దు చేయనున్నట్లు తెలిపారు. పేదల ప్రభుత్వం బీఆర్‌ఎస్‌ను కాపాడుకోవడానికి ప్రతి ఒక్క కార్మికుడు నడుం బిగించాలన్నారు.

మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరికలు

బీఆర్‌ఎస్‌ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయని మంత్రి జగదీష్‌ రెడ్డి అన్నారు. కౌన్సిలర్లు ఎలిమినేటి అభినయ్‌, గండూరి రాధిక రమేష్‌ తిరిగి బీఆర్‌ఎస్‌లో చేరారు. కాంగ్రెస్‌ రాష్ట్ర నాయకుడు అనుములపురి రవిబాబు, సీనియర్‌ నాయకుడు పోలగాని కృష్ణ, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గార్లపాటి మమతారెడ్డి, బీజేపీ


సూర్యాపేటలో ఆటో కార్మికులతో మాట్లాడుతున్న మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

పట్టణ అధ్యక్షుడి సోదరుడు కోటగిరి జగదీష్‌, ఎన్‌ఎస్‌యూఐ, యూత్‌ కాంగ్రెస్‌, ఆత్మకూరు మండలం కందగట్ల, సూర్యాపేట రూరల్‌ మండలం టేకుమట్ల కాంగ్రెస్‌ నేతలు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి మంత్రి జగదీష్‌ రెడ్డి బీఆర్‌ఎస్‌ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

అభివృద్ధిని ప్రజలే చెబుతున్నారు

బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలే తిరిగి తనకు చెబుతున్నారని.. డిసెంబర్‌ 3న సూర్యాపేటకు, తెలంగాణాకు అసలైన దీపావళి పండుగని మంత్రి జగదీష్‌ రెడ్డి సతీమణి సునీత అన్నారు. ప్రచారంలో భాగంగా సూర్యాపేట 23వ వార్డులో కౌన్సిలర్‌ సౌమ్య జానితో కలిసి ప్రచారం నిర్వహించారు. తెలంగాణాలో, సూర్యాపేటలో ప్రజలు ఊహించని రీతిలో అభివృద్ధి జరిగిందన్నారు. అడిగిన, అడగని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత బీఆర్‌ఎస్‌కే దక్కుతుందని తెలిపారు.

మంత్రి జగదీష్‌రెడ్డి గెలుపు కోసం ప్రచారం

పెన్‌పహాడ్‌ : నాగులపాటి అన్నారంలో సూర్యాపేట జిల్లా విజయభాను కళాసమితి అధ్యక్షుడు గిలకత్తుల


బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కౌన్సిలర్లకు కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

పుల్లయ్య, ఉపాధ్యక్షుడు ధనియాకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం బీఆర్‌ఎస్‌ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయభాను కళా సమితి మహిళా ఉపాధ్యక్షులు చల్లా గోవర్ధనమ్మ, నారాయణ, రఘునాథమ్మ, సభ్యులు నారాయణ పుల్లారెడ్డి, గుత్తికొండ సుదర్శన్‌ రెడ్డి, నకిరేకంటి భార్గవ్‌, మైసయ్య, సైదులు, బుజ్జయ్య, అయోధ్య, సుధీర్‌, అశోక్‌, కృష్ణయ్య, శేఖర్‌, వైకుంఠచారి తదితరులు పాల్గొన్నారు.

దళితుల ఆత్మబంధువు కేసీఆర్‌

ఆత్మకూర్‌ (ఎస్‌) : దళితుల ఆత్మబంధువు కేసీఆర్‌ అని సీనియర్‌ న్యాయవాది, దళిత నాయకుడు తల్లమల్ల హసేన్‌ అన్నారు. బుధవారం ఏపూరు, తుమ్మల పెన్‌పహాడ్‌, కోటపహాడ్‌ గ్రామాల్లో దళిత న్యాయవాదులు, దళిత నాయకులు బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని ప్రచారం చేశారు.కార్యక్రమంలో ఎస్సీ దళిత న్యాయవాదులు జిలకర చంద్రమౌళి, అనుములపూరి సైదులు, చిప్పలపల్లి చిరంజీవి, మీసాల శ్రీనివాస్‌, దళిత నాయకులు గోలి సాంబయ్య, దాసరి దేవయ్య, గాజుల నరసయ్య పాల్గొన్నారు.


కేసీఆర్‌, జగదీష్‌ రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేస్తున్న ఆటో డ్రైవర్లు


బీఆర్‌ఎస్‌ పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి జగదీష్‌ రెడ్డి


సూర్యాపేట : ప్రచారంలో పాల్గొన్న సునీత


పెన్‌పహాడ్‌: ప్రచారం చేస్తున్న కళాసమితి బృందం


ఆత్మకూర్‌ (ఎస్‌) : కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న నాయకులు

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

● తుంగతుర్తి బీఆర్‌ఎస్‌ అభ్యర్థి కిషోర్‌

అడ్డగూడూరు : అభివృద్ధిని చూసి మరోసారి తనను ఆశీర్వదించాలని తుంగతుర్తి బీఆర్‌ఎస్‌ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ అన్నారు. బుధవారం అడ్డగూడూరు మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌ ఆరు గ్యారంటీలు కాదు.. 60గ్యారంటీ పథకాలు ఇచ్చినా ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్‌ అధికారంలోకి వస్తే మళ్లీ మూడు గంటల కరెంటే ఇస్తారన్నారు. మండల కేంద్రం నుంచి చౌల్లా రామారం వరకు డబుల్‌ బీటీ రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. అడ్డగూడూరు, మోత్కూరు మండలాలకు గోదావరి జలాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్‌ ఫెడ్‌ చైర్మన్‌ కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య, సర్పంచ్‌ బాలెంల త్రివేణిదుర్గయ్య, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌ రెడ్డి, మాజీ మార్కెట్‌ చైర్మన్‌ చిప్పలపల్లి మహేంద్రనాథ్‌, సింగిల్‌విండో చైర్మన్‌ పొన్నాల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ ఓర్సు లక్ష్మి, సత్యం గౌడ్‌, ఉపసర్పంచ్‌ రణధీర్‌రెడ్డి, బీఆర్‌ఎస్‌ పట్టణ అధ్యక్షుడు నాగులపల్లి దేవగిరి, పులపల్లి జనార్దన్‌రెడ్డి, విద్యాసాగర్‌, బాలెంల అరవింద్‌, గూడెపు పరమేష్‌, బాబుమహాజన్‌, బాలరాజు, నర్సిరెడ్డి, పురుషోత్తంరెడ్డి, వీరలక్ష్మి, వినోద పాల్గొన్నారు.

మోత్కూరు : తుంగతుర్తి నియోజకవర్గానికి అనేక


అడ్డగూడూరు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషోర్‌

సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అభివృద్ధి చేశానని.. మరోసారి ఆశీర్వదించి అధిక మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి బీఆర్‌ఎస్‌ అభ్యర్థి గాదరి కిషోర్‌ కుమార్‌ అన్నారు. బుధవారం మండలంలోని సదర్శాపురం, దాచారం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్‌ చేపట్టిన అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే మరోసారి భారీగా ఓట్లు వేసి బీఆర్‌ఎస్‌ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పన, మార్కెట్‌ కమిటీ మాజీ చైర్మన్లు టి.మేఘారెడ్డి, కె.యాకూబ్‌రెడ్డి, సీహెచ్‌.మహేందర్‌, సర్పంచ్‌లు వర్రె కవిత, అండెం రజిత, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు ధర్మేందర్‌రెడ్డి, మదర్‌ డెయిరీ డైరెక్టర్‌ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్‌, తదితరులు పాల్గొన్నారు.

దంపతుల పంచాయితీ.. రౌడీ మూకల దాడి

● ఒకరికి తీవ్ర గాయాలు.. పరిస్థితి విషమం

నడిగూడెం: దంపతుల పంచాయితీ చినికి చినికి గాలివానలా మారి చివరికి ఓ వ్యక్తి ప్రాణాల మీదకు తెచ్చింది. నడిగూడెంలో చోటు చేసుకున్న ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నడిగూడేనికి చెందిన గుంజ మురళికి తన భార్య నాగజ్యోతితో కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఇదే క్రమంలో ఈ నెల 21న మురళి భార్యపై చేయి చేసుకోవడంతో చేతికున్న గాజు పగిలి గాయమైంది. విషయాన్ని ఆమె తమ సమీప బంధువు పల్లపు శ్రీను ఇంటికి వెళ్లి చెప్పింది. అనంతరం శ్రీను తన తల్లిదండ్రులతో పాటు ఖమ్మంలో ఉంటున్న బావమరిది దేవ్వళ్ల వీరబాబుకు గొడవ విషయం చెప్పాడు. దీంతో వీరబాబు మూడు కార్ల


చికిత్స పొందుతున్న యల్లయ్య

లో పది మంది రౌడీ మూకలను నడిగూడేనికి తీసుకొచ్చాడు. అందరూ కలిసి నాగజ్యోతి భర్త మురళితో పాటు మరిది యల్లయ్య, అత్త అచ్చమ్మపై దాడి చేశారు. ఈ దాడిలో యల్లయ్యకు తీవ్ర గాయాలు కాగా సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఖమ్మంలో ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయిస్తున్నారు. మురళి తల్లి అచ్చమ్మ ఫిర్యాదు మేరకు పల్లపు శ్రీను, వీరబాబుతో పాటు మరో పది మందిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఏడుకొండలు తెలిపారు.

అల్లర్లకు పాల్పడితే చర్యలు

హుజూర్‌నగర్‌ (చింతలపాలెం) : ఎన్నికల్లో ఎవరైనా గొడవలు సృష్టించి, అల్లర్లకు పాల్పడితే వారిపై చర్యలు తప్పవని కోదాడ డీఎస్పీ ప్రకాష్‌ అన్నారు. బుధవారం చింతలపాలెం మండలంలోని కిష్టాపురం, పీక్లానాయక్‌తండాలో గ్రామస్తులతో శాంతి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనవసరమైన గొడవల్లో తలదూర్చి కేసుల్లో ఇరుక్కోవద్దని సూచించారు.

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి


కర్విరాలలో మాట్లాడుతున్న రామచంద్రయ్య

తుంగతుర్తి : కేంద్ర ప్రభుత్వ నిధులతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని తుంగతుర్తి బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని కర్విరాల, కొత్తగూడెం, గానుగుబండ, తూర్పుగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రధాని మోదీ అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బీజేపీకి ఓట్లేసి ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గాజుల మహేందర్‌, వెలుగు నర్సయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ సభను విజయవంతం చేయాలి

తిరుమలగిరి : ఈ నెల 24న తిరుమలగిరిలో జరిగే కాంగ్రెస్‌ బహిరంగ సభను విజయవంతం చేయాలని కర్నాటక ఎమ్మెల్సీ, తుంగతుర్తి ఎన్నికల కమిటీ అబ్జర్వర్‌ నారాయణస్వామి అన్నారు. బుధవారం తిరుమలగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తిరుమలగిరిలో జరిగే సభకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ పార్టీ 75 నుంచి 80 సీట్లు గెలుస్తుందని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్‌, పీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, బాలలక్ష్మి,


మాట్లాడుతున్న నారాయణస్వామి

గుడిపాటి నర్సయ్య, పాలకుర్తి రాజయ్య, వై.నరేష్‌, దుంపల కృష్ణారెడ్డి, అశోక్‌రెడ్డి, తిరుమని యాదగిరి, బత్తుల శ్రీను, కందుకూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.

గాదరి కిషోర్‌ను గెలిపించాలని ప్రచారం

మద్దిరాల : తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్‌ అభ్యర్థి గాదరి కిషోర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి గాదరి కమల, జెడ్పీచైర్‌పర్సన్‌ గుజ్జ దీపిక యుగేందర్‌రావు అన్నారు. బుధవారం గుమ్మడవెల్లి, కుక్కడం, గోరెంట్ల గ్రామాల్లో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్‌ ఎస్‌ఏ.రజాక్‌, ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న, జెడ్పీటీసీ కన్న సురాంభ వీరన్నగౌడ్‌, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, కోడి శ్రీనివాస్‌, మల్లు కపోత్తంరెడ్డి, ఉపేందర్‌రెడ్డి నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని, అసెంబ్లీ ఎన్నికల్లో గాదరి కిషోర్‌ను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు బుధవారం 2వ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్‌ సభ్యులు భాష, లింగయ్య, వెంకన్న, నర్సయ్య పాల్గొన్నారు.

నాగారం : తుంగతుర్తి బీఆర్‌ఎస్‌ అభ్యర్థి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ బుధవారం నాగారం, ఫణిగిరి, ఈటూరు తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్‌ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణివెంకన్న, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్‌ గుండగాని అంబయ్యగౌడ్‌ పాల్గొన్నారు.

అర్వపల్లి : తుంగతుర్తి బీఆర్‌ఎస్‌ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ హ్యాట్రిక్‌ విజయం ఖాయమని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్‌, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్‌ అన్నారు. బుధవారం కుంచమర్తిలో ఎంపీపీ, అర్వపల్లిలో జెడ్పీటీసీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే కాసర్లపహాడ్‌లో బొడ్డు రామలింగయ్యయాదవ్‌, జాజిరెడ్డిగూడెంలో మొరిశెట్టి ఉపేందర్‌, తిమ్మాపురంలో వైస్‌ ఎంపీపీ మారిపెద్ది భవానిశ్రీనివాస్‌గౌడ్‌, కొమ్మాలలో పీఏసీఎస్‌ చైర్మన్‌ కుంట్ల సురేందర్‌రెడ్డి, లోయపల్లిలో వల్లపు గంగయ్యయాదవ్‌లు బీఆర్‌ఎస్‌ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఆయా కార్యక్రమాల్లో బైరబోయిన రామలింగయ్య, దేవాలయ చైర్మన్‌ సీహెచ్‌. విద్యాసాగర్‌ పాల్గొన్నారు.

శాలిగౌరారం : తుంగతుర్తి నియోజకవర్గ బీఆర్‌ఎస్‌ అభ్యర్థి గాదరి కిషోర్‌కు ఓటు వేయాలని కోరుతూ బుధవారం మండలంలోని తిరుమలరాయునిగూడెంలో బీఆర్‌ఎస్‌ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌ గౌర వీరయ్య, పడాల సత్తయ్య, భిక్షం, వెంకన్న, లింగయ్య, అంతయ్య పాల్గొన్నారు.

తుంగతుర్తి : అన్నారంలో బీఆర్‌ఎస్‌ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని బీఆర్‌ఎస్‌ ఆధ్వర్యంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఒంటెల కృష్ణ, మిట్టగడుపుల సతీష్‌, బాలేసాగర్‌, ఇరుగు లావణ్య, శ్రీనివాస్‌, పరశురాములు, సైదులు, తదితరులు పాల్గొన్నారు.


మద్దిరాల : కుక్కడంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణి కమల, జెడ్పీచైర్‌పర్సన్‌ దీపిక


శాలిగౌరారం : తిరుమలరాయునిగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న చాడ కిషన్‌రెడ్డి

బీసీలకు రాజ్యాధికారం బీజేపీతోనే సాధ్యం

● సూర్యాపేట బీజేపీ అభ్యర్థి సంకినేని

దురాజ్‌పల్లి : బీసీలకు రాజ్యాధికారం కేవలం బీజేపీతోనే సాధ్యమని సూర్యాపేట నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లగడ్డ, కోర్టు చౌరస్తా, పాత బస్టాండ్‌, పోస్టాఫీస్‌, పూలసెంటర్‌, పొట్టి శ్రీరాములు సెంటర్‌ తదితర ప్రాంతాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కమర్షియల్‌ షాపుల యజమానులు, చిరు వ్యాపారులతో మాట్లాడారు. బీజేపీ మేనిఫెస్టోను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పొట్టి శ్రీరాములు సెంటర్‌ నుంచి తాళ్లగడ్డ వరకు నిర్మించిన డివైడర్‌ అస్తవ్యస్తంగా ఉందన్నారు. డివైడర్‌ను ఎత్తుగా నిర్మించడంతో ప్రజలు, వ్యాపారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. సూర్యాపేట మున్సిపాలిటీలో డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా తయారైందని అన్నారు. అంతర్గత డ్రెయినేజీ పట్టణంలో ఎక్కడ నిర్మించారో మంత్రి జగదీష్‌ రెడ్డి ప్రజలకు తెలపాలని అన్నారు. రూ.7,500 కోట్లతో సూర్యాపేటను అభివృద్ధి చేసినట్లు మంత్రి గొప్పలు చెప్పుకుంటున్నాడని ఆయన విమర్శించారు. సూర్యాపేట పట్టణ ప్రజలు, వ్యాపారులను బెదిరించి ఇబ్బందులకు గురి చేసిన దామోదర్‌రెడ్డిని పట్టణ ప్రజలు విశ్వసించడం లేదన్నారు. ప్రజలు దామోదర్‌ రెడ్డి రాక్షస పాలనను గతంలోనే అంతం చేశారని అన్నారు. దళితుల భూములను బలవంతంగా లాక్కొని, వారిని అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసిన వట్టె జానయ్య యాదవ్‌ బహుజన పదం ఎత్తుకోవడం హాస్యాస్పదంగా ఉం


బీజేపీలో చేరుతున్న వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న సంకినేని వెంకటేశ్వరరావు


సూర్యాపేట పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న సంకినేని వెంకటేశ్వరరావు

దన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రి అవుతారని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌ షా ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. బీజేపీ గెలిస్తే డ్వాక్రా మహిళలకు 8 పైసల వడ్డీకే రుణాలు, ఉచితంగా నాలుగు గ్యాస్‌ సిలిండర్లు, రైతులకు సబ్సిడీతో ఎరువులు, పింఛన్లు, వరి ధాన్యానికి రూ. 3,100 మద్దతు ధర ఇలా ఎన్నో పథకాలను అందిస్తామని తెలిపారు. ఒక్కసారి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బీజేపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.


చివ్వెంల : రాజుతండాలో.. బీజేపీలో పలువురి చేరికలు..

పట్టణంలోని 29వ వార్డుకు చెందిన బీఆర్‌ఎస్‌, కాంగ్రెస్‌ కార్యకర్తలు, వైఎస్సార్‌టీపీ చివ్వెంల మండల అధ్యక్షుడు మోగ వెంకటరెడ్డి, యర్కారం దుబ్బతండా గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్‌ కాంగ్రెస్‌ కార్యకర్తలు బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి ఆయన బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

చివ్వెంల : బీజేపీతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాజుతండా, మున్యానాయక్‌ తండాలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. అధికార పార్టీ నాయకులు మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే సూర్యాపేటకు రైల్వేలైన్‌ తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు, జంపాల వెంకటేశ్వర్లు, దరావత్‌ శ్రీనివాస్‌ నాయక్‌, భాస్కర్‌ నాయక్‌, బాలు నాయక్‌ పాల్గొన్నారు.

ధ్వజస్తంభం, విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాలు

పెన్‌పహాడ్‌ : మాచారం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామచంద్ర లక్ష్మణ ఆంజనేయ జీవధ్వజ శిఖర ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా బుధవారం ధ్వజస్తంభానికి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో బలిహరణ, హోమం కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు ఇరువంటి వెంకటరమణ, నరేందర్‌ శర్మ బృందంచే మంత్రోచ్ఛరణల నడుమ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం ఆలయంలో విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ బొల్లక సైదమ్మబొబ్బయ్య, భక్తులు పాల్గొన్నారు.


ప్రతిష్ఠాపనకు సిద్ధంగా ఉన్న విగ్రహాలు

కాంగ్రెస్‌ మండల ఉపాధ్యక్షుడిగా అంజయ్య



చివ్వెంల : కాంగ్రెస్‌పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్‌ గ్రామానికి చెందిన జంపాల అంజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం సూర్యాపేటలో నిర్వహించిన పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఈ ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు.

సూర్యాపేట కాంగ్రెస్‌ వర్కింగ్‌ ప్రెసిడెంట్‌గా రమేష్‌ రెడ్డి

భానుపురి : సూర్యాపేట కాంగ్రెస్‌ వర్కింగ్‌ ప్రెసిడెంట్‌గా దామిడి రమేష్‌రెడ్డి నియామకం అయ్యారు. బీఆర్‌ఎస్‌ నుంచి కాంగ్రెస్‌లో చేరిన రమేష్‌ రెడ్డికి సూర్యాపేటలోని కాంగ్రెస్‌ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి బుధవారం నియామకపత్రాన్ని అందించారు.

దాతల సహకారంతో అన్నదానం

మునగాల : మునగాల మండల కేంద్రం శివారులోని శ్రీహరిహరసుత అయ్యప్పస్వామి ఆలయం ఆవరణలో బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్నదానంలో 120 మంది మాలధారులు పాల్గొన్నట్లు ఆలయ కమిటీ చైర్మన్‌ తడకమళ్ల శ్రీనివాసాచారి గురుస్వామి తెలిపారు. మునగాలకు చెందిన బంగారపు సత్యనారాయణ –ప్రమీల దంపతులు అన్నదానానికి సహకరించినట్లు తెలిపారు.

కాంగ్రెస్‌ పార్టీలో చేరికలు

నూతనకల్‌ : నూతనకల్‌ మండల కో ఆప్షన్‌ మెంబర్‌ ఎస్‌కే అబ్బాస్‌ అలీ బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్‌ రమేష్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ పార్టీకే ప్రైవేటు టీచర్ల మద్దతు

తుంగతుర్తి : ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రైవేటు టీచర్ల మద్దతు బీఆర్‌ఎస్‌కే ఉంటుందని తెలంగాణ ప్రైవేటు టీచర్స్‌ ఫోరం నియోజకవర్గ అధ్యక్షుడు గోపగాని లింగమూర్తి తెలిపారు. బుధవారం మండలకేంద్రంలో ప్రైవేటు టీచర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నబీ, చారి, మల్లేష్‌, యశ్వంత్‌, సురేష్‌, నాగరాజు, సతీష్‌, అశోక్‌ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో కోతుల బెడద

అర్వపల్లి : కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు కోతుల పాలవుతున్నాయి. ఇప్పటికే గ్రామాల్లో వందలాది కోతులు మందలుగా ఏర్పడి స్వైర విహారం చేస్తుండగా.. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలను కూడా వదలడంలేదు. రాశులపై ఎగబడి కోతులు ధాన్యాన్ని పాడు చేస్తున్నాయి. కొనుగోలు కేంద్రాలకు కోతులు రాకుండా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.


ఉయ్యాలవాడలోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం రాశులపై ఉన్న కోతుల మంద